శివరామాంజనేయ దేవాలయం వార్షికోత్సవం

అల్లాపూర్, మే 28 : కబీర్‌నగర్ శివ రామాంజనేయ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం బుధవారం నుంచి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 29వ తేదీ బుధవారం 7 గంటలకు ఉత్సవ ఆరంభ స్తపనం, సాయంత్రం 6 గంటలకు గణ పతి పూజ, రక్షాబంధనం, జూన్ 1వ తేదీ హనుమాన్ జయంతి సందర్భంగా హనుమంతుడికి అభిషేకం, విశేష అర్చ నలు, పరమేశ్వరునికి మహా రుద్రాభి షేకం, బిల్వార్చన రుద్రహోమం, సాయంత్రం 7 గంటలకు పార్వతి పర మేశ్వరుల కల్యాణం ఉంటుందన్నారు. భక్తులంతా ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

ఉరివేసుకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

శేరిలింగంపల్లి, మే 28: ఉరివేసుకొని ఓ సాఫ్ట్‌వేర్ మహిళా ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోచోటుచేసుకున్నది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్త రప్రదేశ్ రాష్ట్రం, గజియాబాద్ జిల్లా, శిల్పా సన్‌సిటీకి చెందిన నీతు పలి వాల్(42) నగరంలోని విప్రో సాఫ్ట్‌వేర్ సంస్థలో ఐటీ ఉద్యోగినిగా విధులు నిర్వ ర్తిస్తూ గచ్చిబౌలి టీఎన్జీవోస్ కాలనీలో నివాసం ఉంటుంది. నీతు సోదరుడు సురబ్ పలివాల్ సైతం నగరంలోని సాఫ్ట్ వేర్ ఉద్యోగిగా పనిచేస్తూ మియాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. కాగా, గత మూడేండ్లుగా తీవ్ర మనోవేదనతో బాధ పడుతున్న నీతు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటూ మందులు సైతం వాడు తున్నది. దీంతో సోమవారం రాత్రి 9:30 గంటల సమయంలో నీతు సోద రుడు సురబ్ ఫోన్‌చేయగా.. ఆమె స్పందించలేదు. వెంటనే అతడు ఆమె నివసిస్తున్న ఇంటికి వచ్చి డోర్‌ను తట్టగా లోపలినుంచి గడియ పెట్టి ఉన్నది. ఇంటి యజమాని సాయంతో తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు నీతు పలివాల్ ఉరివేసుకొని కనిపించింది. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసు కొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మాని యాకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నీతుకి వివాహం కాకపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకొని ఉంటుందని పోలీసులు ప్రాథమిక విచా రణలో తెలిపారు.

మల్లంపేట్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

మల్లంపేట్‌లో ఓ భవనం లోపలి గోడను కూల్చివేస్తున్న మున్సిపల్ సిబ్బంది

దుండిగల్, మే 28 : కుత్బుల్లా పూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, మల్లంపేట్ లోని అక్రమ నిర్మాణాలను మున్సి పల్ అధికారులు మంగళవారం కూల్చివేశారు. మున్సిపాలిటీ పరిధి లోని పలు ప్రాంతాల్లో అనుమ తులు లేకుండా కొందరు, అనుమ తులు పొందిన దానికన్నా మించి కొందరు అక్రమ నిర్మాణాలు చేపడు తున్నట్లు అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తడంతో మంగళవారం మల్లంపేట్‌లో నిర్మిస్తున్న మూడు నిర్మాణాలను పాక్షికంగా కూల్చి వేశారు. అయితే అనుమతులు లేకుండా మున్సిపాలిటీ పరిధిలో వందల సంఖ్యలో నిర్మాణాలు కొన సాగుతుండగా.. కేవలం మూడు నిర్మాణాలపైనే చర్యలు తీసుకోవడం పట్ల విమర్శలు చెలరేగుతున్నాయి. అది కూడా తూతూ మంత్రంగా కూల్చి వేయడమేమిటని పలువురు స్థానికులు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బం దిని మచ్చిక చేసుకున్న వారి నిర్మా ణాల జోలికి వెళ్లకుండా కేవలం ఉన్నతాధికారులకు నివేదికలు అందజేసేందుకు మాత్రమే కూల్చివే తలు చేపట్టారని పలువురు పేర్కొం టున్నారు.

నాసాను సందర్శించిన శాంటా మారియా విద్యార్థులు


అమెరికా వ్యోమగామి లిండా విషర్‌తో శాంటా మారియా స్కూల్ విద్యార్థులు

శేరిలింగంపల్లి, మే 28: లింగంపల్లిలోని శాంటా మారియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అమెరికాలోని నాసా అంతరిక్ష పరి శోధన కేంద్రాన్ని సందర్శించారు. విజ్ఞానయా త్రలో భాగంగా పాఠశాలకు చెందిన 38 మంది విద్యార్థులు నాసాలోని అంతరిక్ష కేంద్రంలో మూడు రోజులు గడిపారు. అమెరికా వ్యోమ గామి లిండా విషర్‌తో కలిసి పలు అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. నాసా కేంద్రంలోని ఎల్పీ 39 లాంచ్‌ప్యాడ్, రాకెట్ గార్డెన్, వెహికల్ అసెంబ్లీ బిల్డింగ్‌లను సంద ర్శించి పరిశీలించారు. వాషింగ్‌టన్ డీసీలో వైట్‌హౌజ్‌తో పాటు అమెరికాలోని ప్రసిద్ధ చారిత్రాత్మక, సాంస్కృతిక ప్రదేశాలను ఈ సందర్భంగా సందర్శించారు. అంతరిక్ష పరిశో ధన కేంద్రాన్ని సందర్శించి పలు ఆసక్తికర విష యాలను తెలుసుకొని తమలోని సందేహాలను నివృత్తి చేసుకున్నామని శాంటా మారియా 10వ తరగతికి చెందిన విద్యార్థులు సంద ర్భంగా పేర్కొన్నారు.

కొంపల్లిలో సుందర ఎడ్యుకేషన్ అకాడమీ ప్రారంభం

కొంపల్లిలో సుందర ఎడ్యుకేషన్ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు

కుత్బుల్లాపూర్, మే 28:కొంపల్లిలో సెయింట్ ఆంథోనీ జూనియర్ కళాశాలతో పాటు సుందర ఎడ్యుకేషన్ అకాడమీ భవనాన్ని మంగళవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మాజీ వర్కింగ్ ప్రెసి డెంట్ జెట్టి కుసుమకుమార్, నల్సార్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ బాలక్రిష్ణారెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, సెయింట్ ఆంథోనీ విద్యా సంస్థల అధి నేత సరిత సుందర్‌రాజులు ప్రారంభిం చి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చక్రపాణి, మెట్రో టీవీ ఎండి జయప్రసాద్, ఫాదర్ విన్సెంట్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

'ఆకలి - రహిత ప్రపంచం'

సాధనకు మలబార్ గ్రూపు చేయూత

కొండాపూర్, మే 28 : సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మలబార్ గ్రూప్ ప్రారంభించిన 'ఆకలి – రహిత ప్రపంచం' ద్వారా ప్రతిరోజు 51,000 పౌష్టికాహార ప్యాకెట్లను పంపిణీ చేయడం అభినందనీయ మని చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం చందానగర్‌లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ జువెల్లర్స్‌లో వరల్డ్ హంగర్ డేను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఆమె ముఖ్య అతిథిగా చందానగర్ ఇన్‌స్పెక్టర్ పాలవెల్లితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఐక్యరాజ్య సమితి సస్టైనబుల్ గోల్ -2 జీరో హంగర్ ప్రోగ్రామ్‌కు మద్దతుగా 'ఆకలి రహిత ప్రపంచం' కార్యక్రమాన్ని ప్రారంభిం చడం అభినందనీయమన్నారు. ఇప్పటి వరకు ప్రతిరోజు 31,000 ఆహార ప్యాకెట్లను అందిస్తున్న మలబార్ గ్రూపు, నేటి నుంచి 51,000 ప్యాకెట్లను అందజేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. అనంతరం పౌష్టికాహార ప్యాకెట్ల సరఫరాను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చందా నగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, చందానగర్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

హంగర్ ఫ్రీ వరల్డ్ ఆహార ప్యాకెట్ల పంపిణీని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మంజులరెడ్డి, ఇన్‌స్పెక్టర్ పాలవెల్లిలు

■ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం


ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

దుండిగల్, మే 28 : ప్రజా సమస్యల పరి ష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆ ర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరి ధిలోని వివిధ ప్రాంతాలు చెందిన ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా తమ తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించి, పరిష్కరించాలని కోరారు. ఇందుకు సాను కూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజల సమ స్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తు న్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

■ మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

కేపీహెచ్‌బీ కాలనీ బస్తీ దవాఖానలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ లతాదేవి

కేపీహెచ్‌బీ కాలనీ, మే 28 : మహిళలు బహిష్టు వ్యక్తిగత పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని బస్తీ దవాఖాన వైద్యురాలు వై.లతాదేవి అన్నారు. మంగళవారం కేపీహె చ్‌బీ కాలనీ 4వ ఫేజ్‌లోని బస్తీ దవాఖానలో బహిష్టు పరిశుభ్రతపై మహిళలకు అవగాహన కల్పించి శానిటరీ న్యాప్‌కిన్‌లను అందజే శారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు బహిష్టు సమయంలో శానిటరీ న్యాప్‌కిన్‌లను జాగ్రత్తగా ఉపయోగించాలని, ప్రతిరోజు స్నానం చేస్తూ.. పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఉపయోగించిన ప్యాడ్‌లను బహిరంగ ప్రదేశాలు, బాత్‌రూంలలో వేయ కుండా జాగ్రత్తగా నిర్దేశిత ప్రాంతాల్లో వేయా లని కోరారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

■ డ్రైనేజీ తవ్వుతుండగా వంటగ్యాస్ లీక్

దుండిగల్, మే 28: డ్రైనేజీ లైన్ కోసం జేసీబీతో తవ్వుతుండగా.. వంటగ్యాస్ పైప్‌లైన్ పగి లింది. ఫలితంగా వాహనదారులు, స్థానికులు కొద్దిసేపు ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోని జయదీపికా ఎస్టేట్స్, కేకేఎం కాలనీ-1 వద్ద నిజాంపేట్-బాచుపల్లి ప్రధాన రాహదారిని ఆనుకుని మంగళవారం రాత్రి జేసీబీతో రోడ్డు పక్కన డ్రైనేజీ పైప్‌లైన్ తవ్వుతున్నారు. ఈ క్రమంలో భూగర్భంలో ఉన్న భాగ్యలక్ష్మి వంటగ్యాస్ పైప్‌కు జేసీబీ బకెట్ తగలడంతో పైప్‌లైన్ పగిలి వంటగ్యాస్ లీకైంది. ప్రధాన రహదారిపై వంటగ్యాస్ లీకవ్వడంతో ఒక్కసారిగా గ్యాస్‌వాసన పరిసర ప్రాంతాలకు వ్యాపించడంతో స్థానికులతోపాటు వాహనదా రులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న బాచుపల్లి పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వాహనాలు అటుగా వెళ్లకుండా దారిమళ్లించారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న గ్యాస్ సంస్థ యాజమాన్యం మరమ్మతు పనులు చేపట్టింది.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణం

రేణుకాఎల్లమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తదితరులు

దుండిగల్, మే 28: మెదక్ జిల్లా నర్సా పూర్ నియోజకవర్గం వాసంపల్లి గ్రామంలో జరిగిన శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి వారి కల్యాణం, జాతరలో కుత్బుల్లాపూర్ బీఆర్ ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనం తరం కృష్ణ మాట్లాడుతూ.. అమ్మవారి కరు ణాకటాక్షం, ప్రజలందరిపై ఉండాలని, అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యా లతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలోగ్రామ మాజీ సర్పంచ్ అల్మాయిపేట్ ఎలమయ్య, నాయకులు అల్మాయిపేట్ లింగం, మల్లేశ్, యాదయ్య, ఉప్పరి బాలకృష్ణ, శామీర్‌పేట్ ప్రకాశ్, విశ్వే శ్వరారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు, సంక్షేమ సంఘాల ప్రతి నిధులు మంగళవారం కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. తమ ప్రాంతంలో ఉన్న సమస్యలను పరిష్క రించాలని కోరగా క్రిష్ణ సానుకూలంగా స్పందించారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

దుండిగల్, మే 28 :నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ 10వ డివిజన్ వాసులు బ్యాగరి భిక్షపతి, బైండ్ల రమేశ్ మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలన్ శ్రీని వాస్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరి నవారికి శ్రీనివాస్‌రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు శ్రీనివాస్‌రెడ్డిని శాలు వాతో ఘనంగా సత్కరించారు.కార్యక్ర మంలో మధుసూదన్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, మేకల క్రాంతి, రఘు, నరసింహ యాదవ్, శ్రీశైలం యాదవ్, మహిపాల్, శంకర్ తదిత రులు పాల్గొన్నారు.

సిద్ధిగణపతికి పూజలు

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఈశ్వర్ విల్లాస్‌లోని సిద్ధి గణపతి ఆలయాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి దర్శించు కుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కార్యక్రమంలో ఈశ్వర్ విల్లాస్ సెక్రటరీ శివరామ్, మధుసూదన్‌రెడ్డి, ప్రేమ్ కుమార్, మేకల క్రాంతి, మహిపాల్, రఘు, శంకర్, శ్రీశైలం పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

బాలానగర్‌లో గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన మహిళ

కేపీహెచ్‌బీ కాలనీ, మే 28 : ఫతేనగర్‌లో గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయి స్తున్న మహిళ పోలీసులకు చిక్కింది. ఎస్ఎ ఓటీ ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం... ఫతేనగర్‌లో నివాసం ఉండే షేక్ జామీన్ బీ అనే మహిళ గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తుంది. నగరం లోని పురానాపూల్ ప్రాంతం నుంచి కిలో గంజాయిని 6 వేల రూపాయలు చొప్పున చెల్లించి ఫతేనగర్‌కు తీసుకోస్తుంది. ఆ గంజా యిని ప్యాకెట్లుగా తయారుచేసి 1 కిలో గంజాయిని 10వేల రూపాయలకు విక్రయిం చడం జరిగుతుందన్నారు. ఒక్కొ ప్యాకెట్ గంజాయిని రూ.300 నుంచి రూ.500 వరకు విక్రయిస్తు సొమ్ము చేసుకుంటుంది. విశ్వనీయ సమాచారంతో ఎస్ఎఓటీ పోలీ సులు ఆమెను అదుపులోకి తీసుకుని, గంజా యిని స్వాధీనం చేసుకున్నారు. ఆమె వద్ద 1.57 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని బాలానగర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగిం చగా...కేసు నమోదు చేసుకుని రిమాండ్‌కు తరలించారు. గంజాయిని పట్టుకున్న సిబ్బం దిని అభినందించారు.

మరణంలేని మహనీయుడు ఎన్‌టీఆర్

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, మే 28:బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఉమ్మడి రాష్ట్ర సీఎం ఎన్‌టీఆర్ కృషి చేశారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కొనియాడారు. రాజకీయంగా కళారంగ పరంగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని సూర్య చంద్రాదులున్నంత కాలం నిలిచి ఉండే మర ణంలేని మహా నాయకుడన్నారు. ఉమ్మడి సీఎం ఎన్‌టీఆర్ 101వ జయంతిని పురస్క రించుకుని మంగళవారం హైదర్‌నగర్ డివిజ న్‌లో 100 ఫీట్ రోడ్‌లో నిర్వహించిన వేడు కల్లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో, వివే కానందనగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ రంగారావుతో, ఆల్విన్ కాలనీ డివిజన్‌లో పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమా జమే దేవాయలం ప్రజలే దేవుళ్లు అనే నినా దంతో పరిపాలన కొనసాగించారన్నారు. కుల మత బేధం లేకుండా ప్రజలందరి సంక్షేమం కోసం కృషి చేసిన నిఖార్సయిన నేతగా చరి త్రలో నిలిచిపోతారని ఆయన్ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్‌టీఆర్ అభి మానులు, శ్రేణులు పాల్గొన్నారు. ఎన్‌టీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని 34 ఏండ్ల కిందట ఆయనకు ప్రత్యక్షంగా శుభాకాంక్షలు తెలిపిన సందర్భాన్ని ఎమ్మెల్యే గాంధీ ఆయా డివిజన్‌లలో నిర్వహించిన వేడుకల సంద ర్భంగా గుర్తు చేసుకున్నారు.

ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

హైదర్‌నగర్ డివిజన్‌లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గాంధీ. చిత్రంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, పార్టీ నేతలు

జగద్గిరిగుట్ట, మే 28: నటుడిగా, రాజకీయ వేత్తగా ఎన్టీ రామారావు సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని కార్పొటర్ విజయశేఖర్ గౌడ్ అన్నారు. రంగారెడ్డినగర్ కార్యాలయంలో మంగళవారం ఎన్టీఆర్ జయంతి జరిపి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయసాధనకు అభిమానులు, నేతలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డివి జన్‌నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

– ఆదర్శనగర్‌లో.. ఐడీపీఎల్ చౌరస్తా సమీపం ఆదర్శనగరలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు ఘన నివాళుర్పిం చారు. టీడీపీ నేతలు దోనెరామారావు, మాజీ కౌన్సిలర్ జయరాం, నరసింగరావు, సాంబశి వరావు, నాగభూషణం, రామకృష్ణ, బాల రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో...

కేపీహెచ్‌బీ కాలనీ, మే 28:ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీ జేఎన్‌టీయుహెచ్ చౌరస్తాలో, కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి బాటసారులకు మజ్జిక, స్వీట్లను పంపిణీ చేశారు. తెలుగు ప్రజల ఆరాధ్యదైవం, యుగ పురుషుడు ఎన్టీఆర్ సేవలు మరువలేనివని కీర్తించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, లక్ష్మీనారాయణ, శివ సత్యనారాయణ, శ్రీనివాస్, గోపీకృష్ణ, రమా దేవి, చంద్రరావు, ఉమ, నారాయణరావు, రాజా, చౌదరి, కిశోర్, అనంద్‌రావు, ప్రవీణ్, రవి, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో...

మియాపూర్, మే 28 : ఉమ్మడి రాష్ట్ర సీఎం ఎన్టీఆర్ జయంని మంగళవారం మియాపూర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేపీ నగర్‌లో ఎన్‌టీఆర్ విగ్రహా నికి బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ స్థానికులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

దుండిగల్‌లో...

దుండిగల్,మే 28: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటరత్న ఎన్‌టీఆర్ జయంతిని మంగళవారం నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ పరిధిలోని డా.బీఆర్.అంబే ద్కర్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొ రేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు లీడర్ నరసింహ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్లు వాకలపూడి రవికిరణ్, రాఘవేం దర్‌రావు, నిజాంపేట్ బీజేపీ అధ్యక్షులు సతీశ్, సీనియర్ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీకాలనీలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న టీడీపీ నేతలు, ఎన్‌టీఆర్ అభిమానులు


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నిజాంపేట్ మున్సి పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ తదితరులు

మియాపూర్ జేపీనగర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

ఎన్ఎస్‌కేఏ 15వ ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్‌లో బంగారు పతకం

దుండిగల్,మే 28:ఇటీవల నేపాల్ రాజధాని ఖాట్మండ్‌లోని దశరథ్ స్టేడియంలో జరిగిన ఎన్ఎస్‌కేఏ 15వ ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్ కరాటే పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ఐదుగురు క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో ప్రగతినగర్‌లోని ట్రెయిన్ యువర్ సెల్ఫ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చెందిన బిళహరి 35 కిలోల విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకోగా.. సీనియర్ విభాగంలో శ్రీలిఖిత బంగారు పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా ప్రగతినగర్‌కు ట్రెయిన్ యువర్ సెల్ఫ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు, కరాటే మాస్టర్, కోచ్ కోటకొండ నవీన్‌కుమార్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

పతకాలు పొందిన ప్రగతినగర్‌లోని ట్రెయిన్ యువర్ సెల్ఫ్ మార్షల్ ఆర్ట్స్అకాడమీ కరాటే క్రీడా కారులతో కోచ్ నవీన్‌కుమార్ గౌడ్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 28 : కూకట్ పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో మంగళవారం కూరగాయల ధరలు (కే జీ-రూపాయలు) క్రింది విధంగా ఉన్నాయి. టమాట 29, వంకాయ 23, బెండకాయ 45, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 50, కాకరకాయ 38, బీరకాయ 35, క్యాబేజి 18, ఫ్రెంచ్ బీన్స్ 135, క్యారెట్ 37, కాలీఫ్లవర్ 18, దొండ 23, చిక్కుడు 75, గోరుచిక్కుడు 40, బీట్‌రూట్ 21, క్యాప్సికం 45, ఆలుగడ్డ 31, కీరా 18, దోసకాయ 23, సొర కాయ11, పొట్లకాయ (1) 15, కంద గడ్డ 75, ఉల్లిపొరక 65, ఉల్లిగడ్డ 24, మామిడికాయ(1) 10 నుంచి 15, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 37, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరం గడ్డ 28, గుమ్మడికాయ 35, నిమ్మకా యలు(12) 65 నుంచి 75, మునగ కాయ(1) 4 నుంచి 5, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.)40, ఎండుమిర్చి 220, అల్లం 200, వెల్లుల్లి 240, చింతపండు 120, పండుమిర్చి 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబ జార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

యువతి అదృశ్యం

పార్వతి(ఫైల్)

దుండిగల్, మే 28: ఓ యువతి అదృశ్యమైన ఘటన సూరారం పోలీస్‌స్టే షన్ పరిధిలో మంగళవారం వెలు గులోకి వచ్చింది. పోలీసుల ప్రకారం.. కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాశ్‌నగర్ డివిజన్ పరిధి, సూరారం కాలనీకి చెందిన సత్యవతి, రమణ దంపతులు. వీరికి పార్వతి (21) కూతురు, సూరి బాబు కొడుకు ఉన్నారు. దంపతులు ఇద్దరు ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ పిల్ల లను పోశించుకుంటున్నారు. ఈ నేప థ్యంలో ఈనెల 27న సోమవారం ఉదయం 8:30 గంటల సమయంలో దంపతులు విధులకు వెళ్లగా.. పార్వతి ఒక్కరే ఇంటి వద్ద ఉన్నది. అయితే సాయంత్రం విధులు ముగించుకుని ఇంటికి చేరుకున్న దంపతులకు పార్వతి కనిపించకపోగా ఇంటికి తాళం వేసి ఉన్నది. దీంతో మరో తాళంచె వితో తలుపుతీసి ఇంట్లోకి వెళ్లారు. అయితే రాత్రి అయినా కూతురు ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన దంపతులు చుట్టుపక్కల, బంధువులు, స్నేహితుల ఇండ్లల్లోనూ ఆరా తీశారు. ఫలితం లేకపోడవంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.